
## జేఎన్‌టీయూహెచ్ డైరెక్టర్‌గా డా. ఎ. దామోదరం, రిజిస్ట్రార్‌గా డా. ఎ. జయలక్ష్మి బాధ్యతల స్వీకరణ



**నవతెలంగాణ-కేపీహెచ్ బీ**

జేఎన్‌టీయూహెచ్ లో కీలక పరిపాలనా పదవుల్లో కొత్త నియామకాలు జరిగాయి. యూసీఈఎస్‌టిహెచ్ లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ) విభాగానికి చెందిన సీనియర్ ప్రొఫెసర్ డా. ఎ. దామోదరం జేఎన్‌టీయూహెచ్ రెక్టర్‌గా నియమితుల య్యారు. ఈ సందర్భంగా డా. ఎ. దామోదరం, యూసీఈఎస్‌టిహెచ్ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన సీనియర్ ప్రొఫెసర్ డా. కె. విజయ కుమార్ రెడ్డి నుంచి రెక్టర్ బాధ్యతలను అధికారికంగా స్వీకరించారు. అలాగే యూసీఈఎస్‌టిహెచ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ) విభాగానికి చెందిన ప్రొఫెసర్ డా. ఎ. జయలక్ష్మి జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్‌గా నియమితులయ్యారు. ఆమె సెంటర్ ఫర్ నానో సైన్స్ అండ్ టెక్నాలజీకి చెందిన నానో టెక్నాలజీ ప్రొఫెసర్ డా. కె. వెంకటేశ్వర రావు నుంచి రిజిస్ట్రార్ బాధ్యతలను స్వీకరించారు. ఈ నియామకాలతో జేఎన్‌టీయూహెచ్ పరిపాలనా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, విశ్వవిద్యాలయ అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపు, పరిపాలనా సామర్థ్యాల మెరుగుదల దిశగా కొత్త నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని విశ్వవిద్యాలయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

ABN ఆంధ్రజ్యోతి

## జేఎన్‌టీయూ రెక్టార్‌గా ప్రొఫెసర్ దామోదరం

- **రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ జయలక్ష్మి బాధ్యతల స్వీకరణ**



హైదరాబాద్ సిటీ, జూన్ 12(ఆంధ్రజ్యోతి) : జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్(జేఎన్‌టీయూ)రెక్టార్‌గా సీఎస్‌ఈ విభాగ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ దామోదరం, రిజిస్ట్రార్‌గా ఎలక్ట్రికల్, ఇంజనీరింగ్ కాలేజీ ఎలక్ట్రానిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ ఏ జయలక్ష్మిలను నియమిస్తూ వీసీ కిషన్‌కుమార్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. వీసీ ఆదేశాల మేరకు శుక్రవారం రెక్టార్‌గా ఏ దామోదరం, రిజిస్ట్రార్‌గా జయలక్ష్మిలు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాల నేతలు, బోధన, బోధనేతర సిబ్బంది వీరికి అభినందనలు తెలిపారు.

## జేఎన్‌టీయూ రెక్టార్‌గా దామోదరం.. రిజిస్ట్రార్‌గా జయలక్ష్మి





కూకట్‌పల్లి: జేఎన్‌టీయూ రెక్టార్‌గా సీఎస్‌ఈ అధ్యాపకుడు డాక్టర్ ఎ. దామోదరం నియమితులయ్యారు. ఇక్కడ రెక్టార్‌గా పనిచేస్తున్న డాక్టర్ కె.విజయ్‌కుమార్‌రెడ్డి స్థానంలో ఆయన్ని నియమించారు. రిజిస్ట్రార్‌గా ఈఈఈ విభాగం అధ్యాపకురాలు డాక్టర్ ఎ.జయలక్ష్మిని నియమిస్తూ శుక్రవారం సాయంత్రం వర్సిటీ వీసీ డాక్టర్ టి.కిషన్ కుమార్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఇరువురు బాధ్యతలు తీసుకున్నారు.